దీపావళికి ముస్తాబైన దక్షిణ కైలాసం





అన్నట్లు ఆలయానికి సంబంధించిన అన్ని ఆలయాల వద్ద దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు.

శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దీపావళి సంబరాలు మిన్నుముట్టాయి. ఆదివారం సాయంత్రం నుంచి దీపావళి సంబరాలుచోటు చేసుకున్నాయి. వీధుల్లో అడుగుపెట్టడానికి వీలు లేకుండా బాణసంచా మోతతో మోగింది. ముఖ్యంగా నాలుగు మాడావీధుల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గింది. వాహనాలు బారులు తీరి ఆగిపోయాయి.

శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు:

దీపావళి సందర్భంగా దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంను దేదీప్య మానంగా ముస్తాబు చేసారు. గోపురాలు దీపాల కాంతితో ముస్తాబు చేసారు స్వర్ణముఖి నదికి పాయగా నీరు రావటంతో ఆలయ చాయ చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. కాగా భక్తకన్నప్ప కొండపై వెలసిన పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలు ప్రత్యేకంగా ఉన్నాయి. కాగా ఆలయం లోపల విద్యుత్ దీపాల ముస్తాబులు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.రాజగోపురం,భిక్షాల గాలిగోపురాల మీద లైటింగ్ చూపరులను ఆకట్టుకుంటుంది. ఆలయ ప్రధాన ద్వారం వద్ద ముస్తాబులు ఆహా అనిపిస్తున్నాయి.కాగా ఈ నెల 21న నిర్వహించే కేదార గౌరీ వ్రతానికి ప్రత్యేక ముస్తాబులు చేపట్టారు. ఇక కార్తీక మాసం సందర్భంగా ఊరంతా దీపాల కాంతి

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

పొంగి పొర్లుతున్న...
కుంటలు, చెరువులు

-నీటి మునుగుతున్న పంట పొలాలు -ప్రమాదస్థితిలో చెరువు కట్టలు-అధ్వాన్నంగా రహదారులు

ఓడులపేట వద్ద కోతకు గురవుతున్న రోడ్డు- చారాల చెరువు మొరవను దాటుతున్న ప్రజలు

నీట మునిగిన పరిపంట

చౌడేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా గత 4రోజులుగా కురుస్తున్న వర్షాలకు వంకలు, వాగులు, చెరువులు పొంగి పొర్లుతు న్నాయి. దీంతో వందలాది ఎకరాల పంట పొలా లు నీట మునగగా రహదారులు అధ్వాన్నంగా మారాయి. ముఖ్యంగా పలు చెరువుల కట్టలకు గండ్లు పడుతున్నాయి. మరి కొన్ని చెరువుల మొరవలు ప్రమాద స్థితిలో వున్నాయి. శనివారం రాత్రి భారీగా కురిసిన వర్షానికి పందిళ్ళపల్లి, ఎ.కొత్తకోట, చారాల, దుర్గసముద్రం, ఆమినిగుంట, శెట్టిపేట, చౌడేపల్లి తదితర పంచాయతీల్లోని చెరువులు నిండి పోయాయి. పలు చెరువులు మొరవలు పోతున్నాయి. వంకలు తెగి గ్రామాలపైకి పడుతున్నాయి. దీనివల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆరుకాలాలు శ్రమించి పండించిన పంటలు నీట మునిగాయి. వరి, టమోటా, బీన్స్, బీర వంటి వాణిజ్య పంటలు చేతికందే సమయంలో వరుణదేవుడు తమ కొంప ముంచాడని రైతులు వాపోతున్నారు. చారాల పెద్దచెరువు నిండిమొరవ పోవడంతో చారాల మీదుగా ఓడులపేట, పెరికిలపెంట వంటి చిన్నచిన్న చెరువులు నిండి రహదారులు, పంటలను ముంచేశాయి. ముఖ్యంగా జంగాలపల్లికి వెళ్ళే మార్గం, ఓడులపేట రహదారుల్లో వరదనీరు పొంగడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలచిపోయాయి. పలమనేరు ప్రధాన మార్గం నుంచి ఓడులపేట వరకు వున్న దాదాపు 2కిలోమీటర్ల తారు రోడ్డు వరదనీటికి కోతకు గురై పాడై పోయింది. వరద ఉధృతి తగ్గడంతో నీటిలోనే అతికష్టంమీద గమ్యస్థానాలకు చేరుకొంటున్నారు. వృద్ధులు, పిల్లలు, మహిళలు ఇళ్ళకే పరిమితమ వుతున్నారు. వరినాట్లు పూర్తయి గింజ పొట్టదశకు చేరుకొనే స్థితిలో వుండగా దాదాపు 200ఎకరాల వరి పంట పూర్తిగా నీటి మునిగింది. దీంతో ఆయా ప్రాంత రైతులు లబోదిబో మంటున్నారు. శెట్టిపేట చెరువుకు గండి పడటంతో సర్పంచు ఓబుల్‌రెడ్డి మరమ్మత్తు చేపట్టారు. అదే విధంగా బుటకపల్లి పెద్దచెరువు కట్ట బలహీన పడి ప్రమాద పరిస్థితిలోవుంది. ఇది తెగితే దాదేపల్లి, బుటకపల్లి గ్రామాలకు ముప్పువాటిళ్ళే ప్రమాదముంది. అధికారులు అప్రమత్తమవ్వాల్సి వుంది. కాటిపేరి, కాగతి పంచాయతీల్లోనూ వర్షం బీభత్సం సృష్టించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యనమసామనపల్లిలోకి వర్షపునీరు చేరి కుటుంబాలవారికి నిద్రలేకుండా చేస్తున్నాయి. ఆయా ప్రాంత అధికారులు అప్రమత్తంగా వుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సివుంది. అదే విధంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

సోమలలో కుంభవృష్టి...
జలదిగ్బంధంలో పలు గ్రామాలు

సోమల, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మండ లంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు భారీ వర్షం కురవడ ంతో పలు గ్రామాలు జలదిగ్బం ధనంలో చిక్కుకున్నాయి. ఆవులపల్లి అటవీ ప్రాంతం లోనూ, మధురమలై అడవిలోనూ వర్ష పాతం అధికంగా నమోదు కావడంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరు వులు ఎప్పుడో నిండిపోయి మొరవలు వెళుతున్నాయి. దీంతో ఒక్కసారిగా కుంభ వృష్టి కురవడంతో సోమల పెద్దప్పరపల్లి మార్గంలో జీడిరేవుల వంక వద్ద కల్వర్టు తెగిపోవడంతో నంజంపేట, 81 చిన్నప్పరపల్లి, ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి, అన్నమ్మ గారి పల్లి, పే టూరు, పొదలగుంటపల్లి పంచాయతీల్లోని దాదాపు 50 గ్రామాలకు రహదారి సౌకర్యం నిలిచిపోయింది. అదే సమయంలో దలవాయి చెరువు వద్ద ఉన్న కల్వర్టు కూడా కూలిపోవడంతో గ్రామాలు జలదిగ్బంధనంలో కూరుకుపోయాయి. అలాగే ఇరికిపెంట పంచాయతీ గువ్వలగుట్ట పాయలగుట్ట యానాది వాడలకు వెళ్లే రహదారి వారం క్రితం తాత్కాలిక మరమ్మతులు చేశారు. కల్వర్టు కూడా పూర్తిగా కోసుకుపోవడంతో ఆ గ్రామాలకు పూర్తిగా రహదారి సౌకర్యం నిలిచిపోయింది. గార్గేయ నదిపై బసవపల్లి వద్ద, చిన్న కంపల్లి వద్ద కల్వర్టులు తెగిపోవడంతో పలు గ్రామాలు నిలిచిపోయాయి. మండలంలోని పలు చెరువులు నిండిపోయి కట్టలు మరమ్మతులకు నోచుకోక తెగిపోయే ప్రమాదం ఉంది. నంజంపేట సోమల రహదారిని పోలీసులు పూర్తిగా మూసివేశారు. ప్రజలు లోతట్టు నీటిలో వెళ్ళరాదని పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

ప్రతి ఇంట్లో దీపావళి వెలుగులు
: ఎస్పీ తుషార్ డూడి

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్పీ తుషార్ డూడి ఆకాంక్షించారు. దీపావళి పండుగ పురస్కరించుకుని ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఇంటికి సంతోషాలు, ఆనందాలు, ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఆకాంక్షిం చారు. ప్రజలు ఆనందం, శాంతి, సౌఖ్యంతో పండుగను జరుపు కోవాలన్నారు. భద్రతా నిబంధనలను పాటిస్తూ ఆత్మరక్షణతో సురక్షితంగా దీపావళిని జరుపుకోవాలన్నారు.

మనిషిలో జ్ఞాన దీపాల వెలుగులు
- జిల్లా ప్రజానీకానికి కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మనిషి తనలోని మూర్ఖత్వం, అజ్ఞానం తొలగించుకుని జ్ఞాన దీపాలు వెలిగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ అందిస్తుందని, దీపావళి పండుగతో ప్రతి ఒక్కరికి ఆనందం, ఐక్యమత్యం, సంతోషం కలగాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆకాంక్షారు. దీపావళి పండుగ పురస్కరించుకుని కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదని, ఆశ, అభివృద్ధి, సంక్షేమం తీసుకురావాలన్నారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేస్తున్నామన్నారు.

సురక్షిత దీపావళి ప్రతి ఒక్కరి బాధ్యత
-తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు

తిరుపతి,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి: దీపావళి పండుగ వెలుగులు నిచ్చేది ప్రతి ఒక్కరికీ ఆనందం, శాంతి, సిరిసౌభాగ్యం నింపాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెలసుబ్బరాయుడు ఆకాంక్షించారు.దీపావళి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి సందర్భంగా తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలు తప్పని సరిగా అమలుచేయాలన్నారు. బాణాసంచా దకాణాదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. ప్రజలందరూ బాణాసంచా కాల్చేటప్పుడు పిల్లలను పెద్దల పర్యవేక్షణలో ఉండాలన్నారు.

ఆనందం, ఐకమత్యం, సంతోషంతోనే దీపావళి
జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 19 ప్రభాత వార్త : దీపావళి సందర్భంగా తిరుపతి జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుం బానికి ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆయన ఆకాంక్షించారు. మనిషి తనలోని మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించు కుని జ్ఞాన దీపాలను వెలుగించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందని ఆయన తన సందేశం లో పేర్కొన్నారు.చిన్న పిల్లలతో టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్త వహిస్తూ, తల్లిదండ్రులు లేదా పెద్ద వారి పర్యవేక్షణలో వారు ఉండేలా చూడాలని తెలిపారు.

దేవుడి మాన్యంలను వేలం వేస్తే ఊరుకోం
దళిత రైతులకు అండగా ఉంటాం : నెదురుమల్లి



రైతులతో మాట్లాడుతున్న నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

వాకాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా వాకాడులో నేదురుమల్లి నివాసంలో దేవుడు మాన్యం భూములను చేసుకుంటున్న దళిత రైతులు వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి దేవుడు మన్యం ఎన్నో సంవత్సరాలు నుండి లీజుకు చేస్తున్నామని పండించిన పంటల్లో దేవాలయాలకు పన్ను కడుతున్నామని చెప్పారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండి మమ్మల్ని అనేక విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. అనంతరం రామ్‌కుమార్‌రెడ్డి రైతులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శ్రీనాగేశ్వరస్వామి, శ్రీఅళఘనాథస్వామి, కోదండ రామస్వామి వార్ల భూములను వాకాడు గ్రామపంచాయతీ చెందిన దళిత రైతులు కొన్ని సంవత్సరాల నుండి ఆ భూములను నిబంధన ప్రకారం కష్టమొచ్చిన, నష్టం వచ్చిన లీజు కడుతూ భూమిని సాగు చేసుకుంటూ ఉన్నారు. అదేవిధంగా గత సంవత్సరం కూడా లీజు కట్టి రసీదులు కూడా తీసుకున్నారు. అయితే 6వ తేదీన 24 ఎకరాల భూమికు వేలంపాట వేస్తామని నోటీసు ఇచ్చారు. దాని ప్రకారం లీజు చేస్తున్నటువంటి దళిత రైతులందరూ ఆ వేలంపాటలో పాల్గొన్నారు. ఆ వేలంపాటలో 8000 రూపాయలు లీజుగా నిర్ణయించినారు. అయితే వేలంపాట ఆపేశారు, భూమి అయితే ఇవ్వలేదు, అయితే ఏ కారణం లేకుండా 6వ తేదీన వేలంపాట ఆపేశారు. తాను ఆరోజు వేలంపాట వేసేటప్పుడు పద్ధతి ప్రకారం వేయాలని తెలియజేశాను. కానీ మరల మరుసటి రోజే 7వ తేదీన 65 ఎకరాలు భూమిని వేలం వేస్తామని అన్నారు. అప్పుడేమో 24ఎకరాలు అన్నారు. ఇప్పుడు 65 ఎకరాలు అన్నారు. అప్పుడు లేని భూమి ఇప్పుడు ఎలా వచ్చింది అని అన్నారు. దీన్నిబట్టి ఎక్కడ పారదర్శకంగా వేలం వేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేను మీరు ఓటు వేసి గెలిపించిన దళిత ఎమ్మెల్యే వారికి దేవుడి మన్యం వేలంపారు గురించి అక్కడ జరుగుతున్నటువంటి అన్యాయం గురించి వారికి తెలియకుండా ఉంటుందా? అని ప్రశ్నించారు. 14 రోజులవుతున్న ఇంతవరకు ఏ కారణం చేత వేలంపాట ఆపినారో ప్రజలకు తెలియజేయలేదని అన్నారు. దళిత రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న గూడూరు ఎమ్మెల్యే ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వేలంపాట గురించి కోర్టుకు కూడా వెళ్లారు. ఈనెల 27న వాయిదా కూడా ఉందని అన్నారు.

జడివానలకే...
భారీగా జారిన బండరాళ్ళు!

-రెండోఘాట్‌లో భయపెడుతున్న కొండచరియలు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

అడపాదడపా నాలుగురోజులు కురిసిన జడివానలకే తిరుమల రెండోఘాట్‌లో బండరాళ్ళు జారిపడ్డాయి. ఎవరూ ఊహించని చోట 9వ కిలోమీటరువద్ద ఈ పెద్దపెద్ద కొండచరియలు ఆదివారం ఉదయం పడటంతో భక్తులు ఆందోళ నకు గురయ్యారు. ఒవైపు తిరుమలకు వచ్చే ఘాట్‌లో కొండచరియలు జార కుండా“ రాక్ బోల్టింగ్,.రాక్ ఫెన్సింగ్” పనులు జరుగుతున్నా మరోవైపు ఘాట్‌లో బండరాళ్ళు జారడంతో అటు టిటిడి అధికారుల్లో ఇటు భక్తుల్లో కొంత భయం నెలకొంది. ఆపదమొక్కులవాడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో వర్షాలకు కొండల్లోంచి భారీ బండరాళ్ళు జారినా ఎవరికీ ప్రాణనష్టంగానీ, ప్రమాదం గానీ తలెత్తలేదు. అయినా కొండపైకి వచ్చే ఘాట్‌లో ప్రయాణం చేయాలంటే వాహనదారులు జడుసు కుంటున్నారు. వర్షాకాలం ఆరంభమవడంతో రెండో ఘాట్‌లో భారీగా బండరాళ్ళు జారిపడటం కొంత భయంవీడటంలేదు. నాలుగురోజులు వర్షాలు కురిస్తే ఇలాంటి సందర్భాలు ఎదుర్కోకతప్పడంలేదు. రెండోఘాట్ ప్రమాదకరమని, ఈ మార్గంలో కొన్నిచోట్ల మట్టిజారిపడి బండరాళ్ళు పడేప్రమాదం లేకపోలేదని దశాబ్దకాలం క్రిందటే ఐఐటి నిపుణులు, ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరించారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రాక్‌బోల్ట్‌పనులు చేపట్టారు. ఇప్పటికే చాలావరకు రాళ్ళుపడే ప్రమాదం ఉన్న చోట్ల ఇంజనీరింగ్ అధికారులు గోడలను ఎత్తు పెంచడం, ఇనుప కంచెగ్రిల్స్ వేయడం చేశారు. అయినా ఆదివారం వేకువజామున సంఘటనతో కొండల్లో ఎక్కడ బండరాళ్ళు జారుతాయనేది నిర్ధిష్టంగా గుర్తించలేకపోతున్నారు. తిరుమలకు రెండవ ఘాట్‌రోడ్డులో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న ప్రాంతాలు ఉన్నాయనేది ఇప్పుడు చర్చనీయాంశం.2021 నవంబర్-డిసెంబర్ నెలల్లో భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమల కొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి రెండోఘాట్ పూర్తిగా దెబ్బతిన్న విషయం విదితమే. రక్షణగోడలు ధ్వంసమయ్యాయి. వారంరోజులు పాటు ఏకంగా రెండోఘాట్‌ను మూసివేసి, మొదటిఘాట్‌లోనే వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకున్నారు. ఘాట్‌లో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉన్న చోట్ల అనుసరించాల్సిన జాగ్రత్తలపై టిటిడి అధికారులు ముందుచూపుతోనే జాగ్రత్తపడుతున్నారు.

జీఓ కోసం ఎదురు చూపు... విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన

త్రిశంకు స్వర్గంగా మారిన...
స్కిట్ విద్యార్థుల భవిష్యత్తు

స్కిట్ ఇంజనీరింగ్‌కళాశాల

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని స్కిట్ జీవన గమనం ప్రభుత్వం జారి చేసే జిఓపై అధారపడి ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను అనంతపురం జెయన్‌టియుకు అప్పగించటానికి అనుమతించి వారం అవుతున్నా ప్రధాన కార్యదర్శి కోసం ఫైల్ ఎదురు చూస్తుంది. 'దేవుడు వరమిచ్చినా' అన్న చందంగా స్కిట్ భవిష్యత్తు పరిణమించింది. ఏడేళ్ళుగా మూత పడ్డ ఇంజనీరింగ్ కళాశాలను తెరిపించటానికి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చుట్టు ప్రదక్షిణలు చేసి అనుమతి సాధించినప్పటికి చివరి దశలో కొట్టుమిట్టాడుతుంది.

మూడు నెలలు కావస్తున్నా:

స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరిన విద్యార్థుల పరిస్థితి త్రిశంకుస్వర్గంగా మారింది. ఇతర కళాశాలల్లో తరగతులు ప్రారంభమై రెండున్నర నెల కావస్తున్నా స్కిట్‌లో చేరిన 40 మంది విద్యార్థులకు తరగతులు ఎప్పటి నుంచి ప్రారంభమౌతా యన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ కళాశాలను జేయన్‌టియుకి అప్పగిస్తూ అన్ని ఒప్పందాలు కుదిరాయి. మూడేళ్ళ పాటు నిర్వహణ ఖర్చుల కింద రూ.120కోట్లు ఇవ్వటానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.కానీ ఇందుకు సంబంధించిన జీవో విడుదలైతేనే తాము స్వాధీనం చేసుకుంటామని జేయన్‌టియు అధికారులు చెబుతున్నారు. కానీ ఈజిఓ విడుదల చేయాల్సింది ఉన్నత విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి వద్ద వారం రోజులుగా ఫైల్ కునుకు తీస్తున్నా పట్టించుకోక పోవటంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఉత్కంఠత పెరుగుతుంది. ఇక్కడి కళాశాలలో చేరటానికి 68 మంది కౌన్సెలింగ్‌లో ఆప్షన్ పెట్టారు. అయితే 40 మంది చేరారు. ఇందులో సియస్‌సి గ్రూప్‌లో 35మంది ఇసిఇ గ్రూప్‌లో 4 త్రిబుల్‌ఇలో 1 రేరారు. వారిలో సగం మంది బాలురు,20 మంది బాలికలు ఉన్నారు. బాలికలకు అయితే కళాశాల అవరణలోనే హాస్టల్ సదుపాయం ఉంది. బాలురకు శ్రీరామ్‌నగర్ కాలనీలో ఏర్పాటుకు ప్రతిపాదించారు.హాస్టల్ సదుపాయాన్ని ఇద్దరు బాలికలు మాత్రమే కోరారు. మొదటి కౌన్సెలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులకు జూన్ 4 నుంచి తరగతులు ప్రారంభమయ్యాయి. కానీ శ్రీకాళహస్తి ఇంజనీరింగ్ కళాశాలకు మొదటి కౌన్సెలింగ్‌లో అవకాశం దొరకలేదు. రెండవ కౌన్సెలింగ్‌లో అనుమతించారు. వారికి అగస్టు 14 నుంచి తరగతులు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ లీజుకు తీసుకుంటున్న జేయన్‌టియు ప్రభుత్వం ఆదేశించిన అంశాలను జీఓ రూపంలో ఇస్తే తప్ప తాము ఇక్కడకు రాలేమంటూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఇతర కళాశాలల్లో తరగతులు ప్రారంభమై రెండున్నర గడిచింది.కానీ ఇప్పటి వరకుజీవో విడుదల కాలేదు.

ఎంఎల్ఏ చొరవ చూపాలి:

శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను తిరిగి పున: ప్రారంభించటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి నిర్విరామ కృషి చేసారు. ప్రభుత్వం అనుమతి రావటంతో జేయన్‌టియుకి అప్పగించటకు అనుమతి సాధించారు. చివరి దశకు వచ్చేసరికి ఎందుకో మౌన ముద్రలో ఉన్నారు. ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్తు ఏమిటనే సందిగ్ధంలో ఉన్నారు.

డిఏ ప్రకటనపై హర్షం

నడుం అక్టోబర్ 19 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక డిఏ ప్రకటించడం పట్ల సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పచ్చార్ల సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగుల పక్షపాతి కాబట్టి డిఏ ని ప్రకటించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డి ఏ బకాయిలను కూడా విడుదల చేస్తామని చెప్పడం చాలా సంతోషదాయకమని అన్నారు. మిగిలిన ఉద్యోగుల సమస్యలైనా హెల్త్ కార్డుల విషయము,ప్రసూతి సెలవుల విషయం, సరెండర్ లీవులు,అదేవిధంగా 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పడం, యాప్ ల భారం తగ్గిస్తామని చెప్పడం చాలా సంతోషకరమన్నారు. గత ప్రభుత్వం కనీసం ఉద్యోగ సంఘాలను దగ్గరికి కూడా రానీయకుండా వ్యవహరించిందని కానీ నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరపడం శుభ పరిణామం అన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు ఇంకా రావాల్సిన మూడు డిఏలను త్వరగా ఇవ్వాలని, పిఆర్సి కమిటీని వెంటనే నియమించి నివేదిక వచ్చే లోపు మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరారు.

తిరుమలశ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల

కుప్పం,అక్టోబర్ 19 ప్రభాతవార్త

తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ తన కుటుంబసభ్యులతో కలసి దర్శి ంచుకున్నారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లా డుతూ తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీర్వచ నాలతో సిఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతూ మరింత ముందుకుసాగాలని, రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందేలా చూడాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

నేడు పోలీస్ గ్రీవెన్స్ రద్దు

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఈ వారం రద్దు చేసినట్లు ఎస్పీ తుషార్ డూడి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎవ్వరు సమస్యలు చేతపట్టుకుని సోమవారం జిల్లా కేంద్రం చిత్తూరుకు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంజేరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

నగరి నియోజకవర్గం వడమాలపేట మండలంలో ప్రసిద్ధి చెందిన అంజ రమ్మ అమ్మవారిని ఆదివారం దీపావళి పండుగను పురస్కరించుకొని సత్య వేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేరుతో అర్చకులు పూజలు చేసిన తర్వాత టెంకాయహారతులు పట్టారు. అనంతరం అమ్మవారి మహా ప్రసాదాన్ని అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి, నారాచంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌కి అమ్మవార్ల కరుణతో మరింత బలాన్ని అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి మరింత బలాన్ని చేక్కూలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరికి మేలు జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, పద్దురాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

షణ్ముగ ప్రియకు నగదు బహుమతి

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి చెందిన షణ్ముగ ప్రియకు పదవ తరగతిలో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించినందుకు అభినందిస్తూ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్ ఆదివారం రూ.10వేలు నగదును అందించారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదివిన షణ్ముగ ప్రియ ప్రతిభకు గుర్తింపుగా కాపు సంక్షేమ సంఘం నాయకులు ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. కాపు సంఘం రాబోవు రోజుల్లో ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తుందని అంతేకాక ఎవరైనా ఇబ్బందులుంటే ఆదుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో కోలా ఆనంద్‌కుమార్‌తో పాటు కిషోర్, సూర్య ప్రకాష్, భాను ప్రకాష్, షణ్ముగ,నీలకంఠం, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు కేదారేశ్వరి వ్రతం

రామకుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో దీపావళి స ందర్భంగా సామూహిక కేదారేశ్వరి వ్రతం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం సాయంత్రం దాకాఅమ్మవారి వ్రత పూజలు కొనసాగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కౌండన్య నదిపై వంతెన నిర్మించాలి: సిపిఐ

పలమనేరు టౌన్, అక్టోబర్ 19 ,ప్రభాతవార్త:

పలమనేరు రూరల్ మండలం కూర్మాయి పంచాయితీ జల్లిపేట వద్ద కౌండన్య నదిపై వంతెన నిర్మించాలని సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సిపిఐ నాయకులు జల్లిపేట వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి బుర్రా మంజునాథ్ మాట్లాడుతూ జల్లిపేట వద్ద కౌండిన్య నది దాటి మూడు గ్రామాల ప్రజలు దాదాపు 500 కుటుంబాలు వెళ్ళాల్సి వుందన్నారు. జల్లిపేట, వెంకటేశ్వరపురం, ముడివారిపల్లె గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం పలమనేరు వెళ్ళాలంటే చెక్‌డ్యామ్‌పై దాటి వెళ్ళాల్సి వుందన్నారు. కురుస్తున్న వర్షాలకు కౌండిన్య నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రమాదకరంగా వుందన్నారు. అలాగే ఈ గ్రామాలకు వెళ్ళే రహదారులు కూడా గుంతలు తేలి బురదమయం అయ్యాయని తెలిపారు. వర్షాకాలం కావడంతో ఎవరైనా అనారోగ్యం పాలైతే ఆసుపత్రి తీసుకు వెళ్ళడం ఇబ్బంది కరంగా వుందన్నారు. ఇప్పటికి ఎన్నో సార్లు కౌండిన్య నదిపై వంతెన నిర్మించాలని మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే వారు లేరని ఆరోపించారు. ఎమ్మెల్యే అమరనాథరెడ్డి దీనిపై స్పందించాలని విన్నవించారు. నాయకులు బాబు, రమేష్, పి,రఘు, పాల్గొన్నారు.

బిసిఎన్ ట్రస్ట్‌చే కార్మికులకు లక్ష రూపాయల గిఫ్ట్‌బాక్సులు

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త కుప్పం మున్సిపల్ కార్మికులకు దీపావళి పండగ సందర్భంగా బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ తరపున లక్ష రూపాయల విలువ చేసే టకాపాయల గిఫ్ట్‌బాక్స్‌లను ఆదివారం బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డా॥ బిసి నాగరాజ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవ చేస్తున్న మున్సిపల్ కార్మికులకు పండగ పూట ఆనందం పంచడం కోసం తమ ట్రస్ట్ తరపున ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.కార్మికులు పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్, సెక్రటరీ సాగర్‌రాజ్,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు,కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులచే సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీపావళి కానుకగా ఒక కరువు భత్యం (డి.ఎ) ప్రకటించడంతో కుప్పం నియోజకవర్గ ఉపాధ్యాయులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక మండల కార్యాలయ ఆవరణలో సిఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవులు, రాజేశ్వరకుమార్, సురేంద్రబాబు, శ్రీరాములు, నారాయణస్వామి, గాలి సురేష్, రామచంద్ర, సుబ్రమణ్యం, భాస్కర్, గణపతి, తులసిదాస్, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

కుప్పం ఫ్లైఓవర్ వంతెనకు సుందరీకరణ పనులు: కమీషనర్

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా త్వరలోనే కుప్పంలోని ఫ్లైఓవర్ వ ంతెన సుందరీకరణ పనులను చేపడుతున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఫ్లైఓవర్ వంతెన మొత్తం విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయడంతో పాటు వంతెన ప్రజల్ని ఆకట్టుకునేలా పనులు చేయిస్తా మన్నారు. ఆదివారం ఫ్లైఓవర్ వ ంతెనను కమీషనర్ దగ్గరుండి కార్మికులచేత శుభ్రం చేయించారు. రోడ్డు, ఫుట్‌పాత్‌లను బాగుచేయించారు.

జగనన్న కాలనీ ఇంట్లో చోరీ..పోలీసులకు ఫిర్యాదు

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త స్థానిక జగనన్న కాలనీలోని తమ ఇంట్లో చోరీ జరిగినట్లు సికందర్ కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జగనన్న కాలనీలో తాము ఓ ఇ ంట్లో అద్దెకు ఉంటున్నామని ఇటీవల ఓ వివాహ నిమిత్తం వేరేప్రాంతానికి వెళ్లి ఆదివారం వచ్చి చూడగా ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించారు. ఇంట్లోని కొంతమేర బంగారం, వెండిని గురు ్ తెలియని దుండగులు పట్టుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కొత్తపల్లిలో ఉచిత రక్తపరీక్షల శిబిరం

కుప్పం,అక్టోబర్ 19 ప్రభాతవార్త సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో భవ్య సంస్థచే ఉచితంగా రక్త పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఆదివారం మండలంలోని ఎన్. కొత్తపల్లి సచివాలయంలో ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, సర్పంచ్ కృష్ణయ్య, సాగునీటి సంఘం ఛైర్మన్ బగ్గిడి వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, నేతలు నాగరాజు, విజయ్,కదిరప్ప, బాలకృష్ణ, మణి, బలరాం , సంతూరప్ప పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్‌చే విత్తన బంతులు పంపిణీ

కుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త కుప్పం, శాంతిపురం లయన్స్‌క్లబ్‌ల అధ్వర్యంలో పర్యావరణపరి రక్షణలో భాగంగా అటవీ అధికారులకు ఉచితంగా విత్తన బంతులను పంపిణీ చేశారు. ఈ సీడ్‌బాల్స్‌ను సదుం లయన్స్‌క్లబ్‌వారు రూపొందిస్తారని కుప్పం లయన్స్‌క్లబ్ సలహాదారుమహేష్ తెలిపారు. అటవీ అధికారులకు ఇరవై వేల విత్తన బంతులు అందించా మన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్వో జయశంకర్, డిఆర్వో సమీర్ బాషా, లయన్స్‌క్లబ్ సభ్యులు పిజి సెల్వం, ప్రసాద్,జయరాంనాయుడు,సతీష్, బాబు,సుధాకర్ పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెనాళ్లకు !!

– పొంగి ప్రవహిస్తున్న పాలారు నది

శాంతిపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త మండల కేంద్ర మైన శాంతిపురంలో పాలారు నది పొంగి ప్రవహి స్తోంది. చాలా ఏళ్ల అనంతరం ఎగువ రాష్ట్రం కర్ణాట కలో కురిసిన భారీ వర్షాలకు అక్కడి చెరువులు, బేతమంగళ డ్యామ్ నిండి దిగువన ఉన్న పాలారు నదికి నీరుచేరాయి. దీంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం స్థానిక నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఉదయం నుంచే పాలారు నది ప్రవాహాన్ని చూసేందుకుజనం ఎగబడ్డారు.

ఎన్టీఆర్ క్రికెట్ టోర్నీవిజేతలకు బహుమతులు

శాంతిపురం,అక్టోబర్ 19 ప్రభాతవార్త రాళ్లబూదు గూరులో ఎన్టీఆర్ స్మారక క్రికెట్ టోర్నీ ఆదివారం ముగిసింది. ఈ టోర్నీలో విజేతగా శెట్టిపల్లి జట్టు నిలవగా మొదటి బహుమతిగా రూ 30వేలను టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్,సర్పంచ్ జనార్ద నరెడ్డి అందించారు. రన్నర్‌గా నిలిచిన నడింపల్లి జట్టుకు రెండో బహుమతిగా రూ 20వేలను యూనిట్ ఇన్‌చార్జ్‌మణి, మాజీ క్లస్టర్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ అందించారు. మూడో బహుమతిగా రాళ్లబూదుగూరు జట్టుకు రూ 10వేలనురెస్కో డైరెక్టర్ బసవరాజు అందించారు. నాలుగోబహుమతిని కనమనపల్లి టీంకు రూ 5వేలను దిలీప్, సంజయ్ అందించారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, పార్టీ అధ్యక్షుడు జయరాజ్, రామప్ప, మురళి,వాజీద్,అప్పి, అశోక్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు భవిష్‌రాజ్ ఎంపిక

వి.కోట,అక్టోబర్ 19 ప్రభాతవార్త జిల్లా స్థాయిలో చంద్రగిరిలో జరిగిన హాకీ పోటీల్లో ప్రతిభ చాటి వి.కోట నారాయణ పాఠశాల విద్యార్థి భవిష్ రాజ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీల్లో అతనువిశేషప్రతిభ చాటాడని ప్రిన్సిపాల్ గీత తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని డిజిఎం కొండలరావు, ఎజిఎం ఫణికుమార్, ఎంఇఒచంద్రశేఖర్ అభినందించారు.

రాష్ట్రాభివృద్ధికి తండ్రి,తనయుల కృషి

రామకుప్పం,అక్టోబర్ 19 ప్రభాతవార్త

నవ్యాంధ్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి అమోఘమని దేశం నేతలు పేర్కొన్నారు. ఆదివారం విజలాపురం వేణుగోపా లస్వామి ఆలయం వద్ద సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యుల చిత్రపటానికి నేతలు పాలా భిషేకం చేశారు. సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌ల చొరవతో రాష్ట్రానికి 1.33లక్షల కోట్ల పెట్టు బడులతో గూగుల్ డేటా సెంటర్ వైజాగ్‌కు రావడం చరిత్ర అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సులోచన గుర్రప్ప, వైస్ ఎంపిపి వెంకటరామగౌడు, నేతలు రామూర్తి, శ్రీనివాసులురెడ్డి, కుమార్, వేణుగోపాలగౌడు, రవి, నారాయణదాసు, జనార్ధనరెడ్డి, విశ్వనాథరెడ్డి,సుబ్రమణ్యం, నాగరాజు, రామచంద్ర పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

టూరిజం స్పాట్‌గా కైగల్ జలపాతం : ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త: బైరెడ్డిపల్లె మండలం కైగల్ వద్ద అటవీ ప్రాంతంలో గల కైగల్ జలపాతం టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. ఆదివారం కైగల్ జలపాతం సందర్శించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కురు స్తున్న వర్షాలకు కైగల్ జలపాతం ఉధృతంగా ప్రవహి స్తోందన్నారు. దీంతో పర్యాటకుల తాకిడి ఎక్కువగా వుందని సరైన భద్రతా సౌకర్యాలు లేక పోవడంతో ఎంతో మంది ఇప్పటికే ఈతకు వెళ్ళి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. బైరెడ్డిపల్లె నండి దాదాపు 10 కి.మీల దూరంలోని కైగల్ వద్ద అటవీ ప్రాంతంలో ఉన్న ఈ జలపాతానికి సరైన రహదారి సౌకర్యం లేదని కుప్పం రహదారి నుండి రెండు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్ళాల్సి ఉందన్నారు. ముందుగా ఈ రహదారి మరమ్మత్తులతో పాటు జలపాతం వద్ద ఈతకు వెళ్ళేవారి భద్రత కోసం బారికేట్లు నిర్మించాల్సి వుందని తెలిపారు. అలాగే విహార యాత్రకు వచ్చే పర్యాటకులకు విశ్రాంతి గదులు నిర్మించాల్సి ఉందని వంటలు వండుకోవడానికి తగిన సౌకర్యాలు కల్పించాల్సి వుందని వివరించారు. గతంలో పోలీసుల సహకారంతో జలపాతం వద్ద జలకంఠేశ్వరస్వామి విగ్రహం ప్రతిష్ఠించడం సంతోషదాయకమన్నారు. కైగల్ జలపాతం అభివృద్ధికి ముఖ్యమంత్రితోనూ పర్యాటక శాఖతోనూ చర్చించి తగిన చర్యలు గైకొంటామని హామీ ఇచ్చారు.

టపాకాయలు కాల్చేటప్పుడు అప్రమతంగా ఉండాలి

పూతలపట్టు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండల పరిధిలో ఉన్న గ్రామాలలో టపాకాయలు కాలుస్తున్నప్పుడు అప్రమితంగా ఉండాలని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు గుంటూరు మురళి తెలిపారు. ఆయన మాట్లాడుతూ నరకాసురుని వధిం చి నరులందరి జీవితాలలో వెలుగును నింపిన దుర్గ మాత సత్య సౌర్యానికి చెడుపై మంచి విజయానికి ప్రతీక అని, ఈ దీపావళి పండుగ సంతోషం అందరి కుటుంబాలకు పండగ జీవితాన్ని ప్రకాశవంతం చేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు బాణసంచా కాల్చేటప్పుడు పెద్దవారు పర్యవేక్షణలో మాత్రమే బాణసంచా కాల్చి విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

అట్టహాసంగా డప్పు కళాకారుల సాంస్కృతిక సంబరాలు

యర్రావారిపాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త: యర్రా వారిపాలెం మండలంలోని బోదేవాండ్ల పల్లిలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో దళిత డప్పు కళాకా రుల సంఘం ఆధ్వర్యంలో డప్పు కళాకారుల సాం స్కృతిక సంబరాలు అట్టహాసంగా జరిపారు. కళాకారు లు డప్పుల దరువులతో, అద్భుత విన్యాసాలతో అంద రిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల మధ్య పోటీలు నిర్వహించగా మొదటి బహుమతి కోటకాడ పల్లి పంచాయతీ టీం, రెండవ బహుమతి బోడెవాండ్ల పల్లి టీం, మూడవ బహుమతి యల్లమంద టీం గెలుచుకున్నారు. సాంస్కృతిక సంబరాల్లో పాల్గొని బహుమతులు గెలుచు కున్న కళాకా రులకు టీడీపీ మండల కన్వీనర్ రఘునాథ్, ఎస్సీ సెల్ కన్వీనర్ శ్రీరాములు, దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. కుమార్ రెడ్డిలు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు శాలువలతో సత్కరించి, మొమెంటోలు అందజేశారు. అలాగే పలువురు నాయకులు పాల్గొని కళాకారులను తమ ఉపన్యాసాలతో ఉత్తేజపరిచారు. రాబోయే తరాలకు డప్పు కళను వారసత్వంగా అందించాలని తెలిపారు. అంతే కాకుండా ఇలాంటి గొప్ప నిర్వహించిన దళిత డప్పు కళాకారుల సంఘానికి పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం

కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

పులిచెర్ల ఐసిడిఎస్ పరిధిలోని జడ్పిజిహెచ్ స్కూల్‌లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ను ఐసిడిఎస్, సిడిపిఒ వాణి శ్రీదేవి నిర్వహించారు. ఈ దినోత్సవం మండల స్థాయి లోని 7 హైస్కూల్స్‌లోని విద్యార్థులకు కాంపిటిషన్స్ ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, ఎలక్ట్రూషన్ ప్రతి స్కూల్ లో పెట్టి ఒక్కొక్క స్కూలుకు 3 ప్రైజెస్ ప్రకారం మొత్తం 57 ప్రైజులు 57 మంది విద్యార్థులకు సింగిల్ విండో చైర్మన్ ధనంజయ నాయుడు చేతులు మీదుగా అందించారు. బాలికలు ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస బలవంతపు బాల్య వివాహంపై విక్షతపై ఎంఈఒ సిద్దరామయ్య తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ ఎల్. ధనంజయుడు విద్యార్థులు బాగా విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఒ తాతయ్య, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గణనాధుని దర్శించుకున్న పాట్నా హైకోర్టు జడ్జిలు

కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త: పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఒ ఎస్వీ.కృష్ణారెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రా లను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం

కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో అమల పుతున్న శాశ్వత నిత్యా న్నదాన పథకానికి ఓ భక్తుడు ఆదివారం లక్ష రూపాయలను విరాళంగా అంద జేశారు. ఈమేరకు బెంగుళూరుకు చెందిన రవికాంత్ అనేభక్తుడు నిత్యాన్నదానం కులక్షరూపాయలను విరాళం గా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడులకు అందజేశారు. దాతలకు ఆలయ సం ప్ర దాయం ప్రకారం స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

21న కేదారేశ్వరీ నోముల వ్రతం

పలమనేరు టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



కేదారేశ్వరీ నోముల వ్రతం ఈ నెల 21న జరుపుకోవడం శుభ ప్రదమని పల మనేరుకు చెందిన ప్రముఖ వేదపండి తుడు వివాహాది శుభ కార్యాలు జరిపే కిషోర్ స్వామి తెలిపారు. టిటిడి దేవస్థా నంతో పాటు ఇతర క్యాలెండర్ల ప్రకారం ఈ నెల 19న నరక చతుర్దశి, 20న దీపావళి అని జ్యోతిష్కులు నిర్ణయిం చారు. ఈ ప్రకారం 20న సాయంత్రం 4 గంటల నుండి అమావాస్య ప్రారంభమౌ తుందని తెలిపారు. 21న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు వరకు శుభగడియలు ఉంటాయని విరించారు. ఐతే 21న అమావాస్య ముగింపు కావడంతో అదే రోజు నోముల వ్రతం జరుపుకోవడం శ్రేష్టమని కిషోర్ స్వామి సెలవిచ్చారు. ఇక గతంలో పలమనేరులో దీపావళి సందర్భంగా నోముల వ్రతాలు కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలోనే జరుపుకునే వారు. ఐతే మారిన పరిస్థితుల ప్రకారం ఈసారి గంగమ్మగుడి, వేణుగోపాలస్వామిగుడి, కనకమహాలక్ష్మి గుడి, గంటావూరులోని గంగమ్మగుడి, బోడిరెడ్డిపల్లె కాలనీలోని వేదగాయత్రి ఆలయం, పట్టణ సమీపంలోని సత్యనారాయణ స్వామిగుడి, మన్నారునాయనిపల్లె వద్ద వినాయకుని గుడిలోనూ నోముల వ్రతాలు ఉంటాయని ఆయా ఆలయ అర్చకులు ప్రకటించారు. ఎవరి ఇష్టానుసారం వారి అనుకూలతను బట్టి వ్రతాలు జరుపుకోవడం మంచి దేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

తిరుపతి డివిజన్

తడ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డ్ అండ్ సెర్చ్

శ్రీసిటీ అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీసిటీ తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం తడ పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నియంత్రణ కోసం కార్డ్ అండ్ సెర్చ్ నిర్వహించారు. నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు సూళ్లూరుపేట సిఐ మురళి కృష్ణ సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మనాయుడు తడ ఎస్సై కొండప్ప నాయుడు పోలీస్ సిబ్బందితో కలిసి తడకండ్రిగ పరిధిలోని గుమ్మడిపూడి కాలనీ పరిసర ప్రాంతాల్లో 50 వాహనాలు తనిఖీలు నిర్వహించారు అందులో 10 వాహనాలు పత్రాలు సరిగా లేనందువల్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు అనుమానాస్పద వ్యక్తులు వాహనాలు గమనిస్తే వెంటనే మనుషులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ చెంచుబాబు ప్రజలకు సూచించారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని స్థానిక దివ్య రామన్ ప్రాంగణంలో పార్థ ఆయు ర్వేదిక్ స్పెషల్ రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యం లో ఆదివారం అంగరంగ వైభవంగా ధన్వం తరి జయంతి వేడుకలు నిర్వ హించారు. ఇందులో భాగంగా దాదాపు 2008 వనమూలి కలతో శాస్త్రోక్తంగా ధన్వంతరికి అభిషేకాలు, 108 పుష్పాలతో అష్టోత్తరం, హోమాలు నిర్వహించారు. ప్రధానంగా 450 మంది భక్తుల గోవింద నామాలతో చుట్టుపక్కల ప్రాంతాలు మారు మ్రోగాయి. దీంతో ఆ ప్రాంగణమంతా అద్భుత వాతావరణం సంతరించుకుంది. డాక్టర్ పార్థసారథి సంస్కార్ ఫౌండేషన్ రాజేష్, జనసేన నాయకులు చెరుకుల నీలాద్రి, డాక్టర్ హరి ప్రసాద్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ధన్వంతరి జయంతి వేడుకల్లో పాల్గొని ధన్వంతరి గొప్పతనాన్ని అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి నేతలు కుప్పల గిరిధర్, భక్తులు, అసోసియేషన్ నేతలు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర దినోత్సవ వేడుకలు

కేవీబీ పురం, అక్టోబరు 19 ప్రభాతవార్త:

ఎస్‌పీజేఎన్‌ఎం స్కూలు మైదానం న్యూ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర దినోత్సవం ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యమైన జీవన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ మౌర్య, తిరుపతి అధ్యక్షుడు నరసింహయాదవ్, సుగుణమ్మ, ఏపీస్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పూరి మిట్ల కుమారి, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి.సాధు, ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు వినికిడి యంత్రాల పంపిణీ

విజయపురం, అక్టోబరు 19 ప్రభాతవార్త:

మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్ వద్ద పాల్‌రత్నం స్మారక దినోత్సవం పురస్కరించుకుని అనాథ పిల్లలకు వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్, దాతల సహాయంతో నెహ్రూ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సంస్థ స్థాపకుడు పాల్‌రత్నం భారత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 21 మంది అనాథ పిల్లలైనా చెవిటి పిల్లలకు వినికిడి యంత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్స్ రెస్పాన్సిబిలిటీ ప్రతినిధులు, నెల్లూరు ఏరియా సేల్స్ ప్రతినిధి సుచిత్రదేవి, ఇతర దాతల సహాయంతో పేద ప్రజల కోసం పుత్తూరు సమీపంలోని అన్నాగౌరి ఆస్పత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు అవసరమైన మందులు, మాత్రలు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ప్రేమ్‌కుమార్, అనాథ బాల బాలికలు, ఉపాధ్యాయులు, సోషల్ వర్కర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

శ్రీసిటీ అక్టోబర్ 19 ప్రభాతవార్త

తడ మండలం తడ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాల నడుపుతున్న 12 మంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తడ ఎస్ఐ కొండప్ప నాయుడు తెలియజేశారు కేసు నమోదు చేయబడిన వ్యక్తులను సూళ్లూరుపేట కోర్టుకు హాజరు పరచడం జరిగిందని కోర్టు విచారణ జరిపి న్యాయమూర్తి జరిమానా విధించడం జరిగిందని ప్రతి వ్యక్తికి పదివేల చొప్పున 12 మందికి 1,20,000 జరిమానా కోర్టు విధించిందని తెలియజేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష అమలు పరచడం జరుగుతుందని ఎస్సై కొండప్ప నాయుడు తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమావేశం

శ్రీసిటీ అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీసిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్. ఆర్.టి.యు. రాష్ట్ర అధ్యక్షులు పున్నా రు గౌతమ్ రెడ్డి,వై. యస్. ఆర్.టి. యు. ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ లీల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి వై.యస్. ఆర్.టి.యు నాయకు లతో సమావేశం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో శనివారం జిల్లాస్థాయి ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు తో మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట నియోజకవర్గం మండలానికి చెందిన వైయస్సార్ సిపి నాయకులు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు జయ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రస్థాయి నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.

బాణసంచా వ్యాపారం జోరు

ఏర్పాట్లు పరిశీలించిన డివైయస్పి

తొట్టంబేడు,అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి పక్కనే ఏర్పాటు చేసిన బజారులో ఆదివారం బాణసంచా అమ్మకాలు జోరందుకున్నాయి. శనివారం రాత్రి కుండపోత వర్షంతో ఈ ఆవరణ బురదమయమైంది. కాలుపెడితే బురదలో కూరుకుపోతుంది.ఈ సమస్యను రాత్రి శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి పరిశీలించారు. అధికారులకు సూచనలిచ్చారు. వెంటనే ఇక్కడ మట్టి తొలి వ్యాపారాలకు, వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అలాగే శ్రీకాళహస్తి డివైయస్పి నరసింహామూర్తి సారధ్యంలో పోలీసులు ఇక్కడ పరిస్థితిని పరిశీలించారు. ఆదివారం ఉ దయం నుంచి వరుణుడు కరుణించటంతో టపాసుల వ్యాపారంజోరందుకుంది. ఆదివారం సాయంత్రానికి చుట్టుపక్కల పల్లెల నుంచిజనం కదలి వచ్చారు. ఆర్‌టిసి బస్టాండు నుంచి ఏరియా ఆసుపత్రి వరకు ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఈ ఏడాది వ్యాపారాలు లేదని కుములుతున్న టపాసుల వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. వ్యాపారాలుజోరందుకున్నాయి. అయితే ధరలు తారాజువ్వల్లా ఆకాశానికి ఎగిసాయి. గతం కన్నా ధరలు అధికంగానే ఉన్నాయని కొనుగోలు దారులు అభిప్రాయపడ్డారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఎంఎల్‌సి కవిత పూజలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు ఎంఎల్‌సి కవిత కుటుంబసభ్యులతో రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. ఆదివారం ఆమె రాగా ఆమెకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు.పానగల్ నుంచి ఆలయం వరకు భారీ ఎత్తున ఫ్లెక్సీలతో స్వాగతం పలికారు.హంగామా సృష్టించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యుడు మధుసూధనరెడ్డితో పాటు ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు, మాజీ శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, పగడాల రాజు, కంఠా ఉదయ్‌కుమార్, గున్నేరి కిషోర్‌రెడ్డి, మున్నారాయల్, మునికృష్ణరెడ్డి, రమణయ్య యాదవ్, పఠాన్ ఫరీద్‌ఖాన్,వసల కృష్ణయ్య, మునిశివకుమార్‌యాదవ్, పులి రామచంద్రయ్య, శ్రీనివాసులు, షర్మిల ఠాగూర్ తదితరులు స్వాగతం పలికారు.

శివయ్య సన్నిధిలో డోర్నకల్ ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త

తెలంగాణకు చెందిన డోర్నకల్ శాసనసభ్యుడు జట్టోత్ రామచంద్రనాయక్, ఎంపి బలరాంలు కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్ఓ దుర్గా ప్రసాద్‌లు వేదపండితులచే స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి,స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

తెలంగాణా ఎంపి పూజలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం తెలంగాణాకు చెందిన పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేంద్ర పూజలు జరిపించుకున్నారు. ఆయన కుటుంబసమేతంగా రాగా ప్రోటోకాల్ ఎఇఒ మోహన్, ఎపిఆర్ఓ రవిలు ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

పరమేశ్వరాలయంలో అటవీశాఖాధికారి

శ్రీకాళహస్తిరూరల్,అక్టోబర్ 19 ప్రభాతవార్త

ఏర్పేడు మండలం గుడిమల్లం గ్రామంలో వెలసిన చారిత్రక ప్రసిద్ధి చెందిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో ఆదివారం డిఎఫ్ఓ వి.సాయిబాబా కుటుంబసభ్యులతో రాగా వారికి ఆలయ ప్రాకారం వద్ద మాజీ వైర్మెన్ బత్తల గిరి నాయుడు, కార్యనిర్వహణాధికారి రామచంద్రారెడ్డిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఆలయాభివృద్ధికి సంబంధించి వివరిస్తూ చేపట్టబోయే అభివృద్ధిని వివరించారు.అలాగే ఆలయంలో భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలకు సంబంధించి వారికి వివరించారు.

కాంగ్రెస్ నివాళులు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుడిచేటి మురళి ఆదివారం హఠన్మరణం చెందారు. వారి మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో మురళి కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా రాణించారు. ఎస్సిసివి నాయుడు శాసనసభ్యుడుగా ఉన్నపుడు మురళి రాణించారు. ఆయన మృతికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి తలపాదామోదర్‌రెడ్డి మృతదేహానికి పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు. ఆయనతో పాటు తిరుపతి జిల్లా యువజన అధ్యక్షుడు సీతారాం. మండల పార్టీ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో కంచర్ల పూజలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 19 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం రాత్రి కుప్పం ఎంఎల్‌సి, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబసమేతంగా పూజలు జరిపించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఒ మోహ న్,ఎపిఆర్ఓ రవిలు వేద పండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నవారికి మృత్యుంజయ ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు స్వామిఅమ్మవార్ల చిత్రపటాలనతో పాటు తీర్థ ప్రసాదాలను అందించారు. ఏర్పాట్లును ఆలయ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.

ప్రజలకు మేలు కల్గించే కార్యక్రమాలతో ఎన్డీఏ ప్రభుత్వం ముందడుగు

-ఎమ్మెల్యేలు వీఎం థామస్, గురజాల జగన్మోహన్‌నాయుడు

చిత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త: దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిప్పటి నుండి ప్రజలకు మేలు కలిగించే కార్యక్రమాలు అమలు చేస్తూ ముందడుగు వేస్తున్నామని ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా వన్ నేషన్ వన్ టాక్స్ నిర్ణయం చారిత్రాత్మకమైనదని వారు పేర్కొన్నారు. చిత్తూరు జ్యోతిరావుపూలే భవన్స్‌లో సూపర్ జిఎస్టీ-సూపర్ తగ్గింపు పురస్కరించుకుని ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆదివారం ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పరిశీలించారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ-2.0 ద్వారా పన్నులను తగ్గించిందని, పన్నుల విధానంలో సంస్కరణలు తీసుకురావడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆదాయం తగ్గినప్పటికీ పేద, మధ్య తరగతి వారికి మేలు జరుగుతున్నదన్న కారణంగా దేశంలో మొదటిసారిగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అసెంబ్లీ సాక్షిగా మద్దతు తెలిపిందన్నారు. జిఎస్టి-2.0 ద్వారా మేలుపై ప్రజలకు అవగాహన లిగే విధంగా నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతమైన వ్యాధుల మందులపై జిఎస్టీని పూర్తిగా తొలగించడంతో వైద్య ఖర్చులు తగ్గుతాయన్నారు. ధరలు తగ్గితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెరగడంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. అలాగే మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ వస్తువులకు గిరాకీ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతిరావుపూలే భవన్‌లో వివిధ ప్రభుత్వ శాఖలు 36 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, డిఆర్ఓ మోహన్‌కుమార్, కమర్షియల్ టాక్స్ అధికారి రఘునాథరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ యాదవ్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, చిత్తూరు తహసిల్దారు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అరిగెలవారిపల్లిలో ఆయుధపూజ

అమ్మవారికి పులివర్తి వినీల్ సారె

చంద్రగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

పనపాకం పంచాయతీ, అరిగెలవారిపల్లిలో ఆదివారం ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. అరిగెలవారిపల్లి గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఎంఎల్‌ఏ పులివర్తి నాని తనయుడు, టిడిపి యువజన నాయకుడు పులివర్తి వినీల్ అమ్మవారికి సారెను సమర్పించారు. ఆయనతో పాటు టిడిపి బిసి నాయకుడు బడి సుధా యాదవ్ హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, వాహనాలకు ఆయుధపూజ నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన ద్విచక్ర వాహనాన్ని నడిపి గ్రామస్థులను ఆహ్లాదపరిచారు. మహిళలు తమ అభిమాన నాయకులతో కలసి గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా, టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, టిడిపి చంద్రగిరి పట్టణ అధ్యక్షుడు సక్కుర్ ధనంజయ రెడ్డి, మేడసాని కుమార్, రమేష్, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

"వార్త"చిత్రం

వానొస్తే "తుడ" తటాకం!

వానొస్తే తుడ కార్యాలయం ప్రాంగణం తటాకాన్ని తలపింపజేస్తోంది. నగరం అభివృద్ధిలో కీలకమైన తుడ కార్యాలయానికి రోజూ రియల్టర్లు, వ్యాపారులు ప్రముఖులు వస్తుంటారు. కార్యాలయం వెనుకవైపు వాహనాల పార్కింగ్ చెరువును తలపింపజేస్తోంది. చైర్మన్ పట్టించుకొంటారా మరి

పండుగ వేళ

తిరుపతిలో తెలుగుతమ్ముళ్ళ మాటల యుద్ధం

తిరుపతి,అక్టోబర్ 19ప్రభాతవార్త:

దీపావళి పండుగ ముందు తిరుపతిలో డబ్బుల వసూళ్ళు విషయంలో తెలుగుతమ్ముళ్ళ మధ్యమాటల యుద్ధం నెలకొంది. ఆదివారం ఈ సంఘటన నెహ్రూ మున్సిపల్ ఉన్నతపాఠశాల మైదానంలో చోటుచేసుకోవడం విశేషం. ఇటీవల వైసిపిని వీడి పచ్చకండువా వేసుకునేందుకు ఉన్న నగరపాలక డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ఓ చోట అపార్టుమెంట్ వాసుల నుండి డబ్బులు డిమాండ్ చేశారనే విషయంపై టిడిపి నేత జెబి శ్రీనివాస్ అడిగారు. ఏకంగా వారిని బెదిరింపులకు గురిచేశారనేది ప్రధాన ఆరోపణ. ఈ విషయంపై జెబి శ్రీనివాస్ ముద్రనారాయణను నిలదీశారు.అక్కడ మాటలయుద్ధం నెలకొంది. దీనిపై మరీ ఏం జరగనుందనేది చూడాల్సిందే

రేణిగుంట అర్బన్ స్టేషన్లో ఘనంగా ఆయుధ పూజ...

రేణిగుంట అక్టోబర్ 19 ప్రభాతవార్త

రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్లో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నరక చతుర్దశి పర్వదినాన ఆదివారం ఘనం ఆయుధ, వాహన పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్చరణలతో పూజలు జరిగాయి. అర్బన్ సీఐ జయచంద్ర, ఎస్సై నాగరాజు, సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి పూజలో పాల్గొన్నారు. అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పూజాది కార్యక్రమాల అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి, రేణిగుంట మండలంలో విధులు నిర్వహిస్తున్న విలేకరులకు హెల్మెట్లు, టపాసుల బాక్సులు, మిఠాయిలు పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులు సూచించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం....

రేణిగుంట అక్టోబర్ 19 ప్రభాతవార్త

జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని రేణిగుంట జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పి జె భాగ్యరాజ్ అన్నారు. రేణిగుంట అంబేద్కర్ సర్కిల్ వద్ద ఇటీవల ఏర్పడిన జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ మహోత్సవానికి తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు, అర్బన్ సీఐ జయచంద్ర, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, రేణిగుంట మండల వైసీపీ అధ్యక్షుడు గంగారి రమేష్, రేణిగుంట పట్టణ వైసిపి అధ్యక్షుడు ప్రభాకర్, బిజెపి యువ నాయకులు ముదిరాజ్ సంఘం జిల్లా కన్వీనర్ కుర్రకాలవ వేణుముదిరాజ్, బిజెపి నాయకుడు రాజా రాయల్, వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోవతి తదితరులు ప్రధాన ఆహ్వానితులుగా వచ్చారు. ఆహ్వానితులకు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి శివ కుమార్, గౌరవ అధ్యక్షులు రఘునాథ్, ప్రధాన సలహాదారు ఉమేష్, ఆఫీసు బేరర్లు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, వివిధ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, అధికారులు పాల్గొన్నారు.

వడ్డెర్లకు ముఖ్యమంత్రి అభయహస్తం.... దేవెళ్ళ రమణ.

రేణిగుంట అక్టోబర్ 19 ప్రభాతవార్త

వడ్డెర కులస్తులకు మైనుల లీజులో 15 శాతం ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం పట్ల రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు దేవెళ్ళ రమణ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వడ్డెర కులస్తుల సంక్షేమానికి తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. చంద్రబాబు నాయుడు వడ్డెర్ల కోసం 15 శాతం గనుల లీజులు సిద్ధం చేయాలని ప్రభుత్వాధికారులను ఆదేశించడం శుభపరిణామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల వడ్డెర కులస్తుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

హాకీ, బాల్ బ్యాట్మెంటన్, విజేత ఎస్వి ఆర్ట్స్ కళాశాల జట్టు

తిరుపతి క్రీడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఎస్వి యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ మెన్ గేమ్స్ టోర్నమెంట్‌ను ఎస్.వి.ఆర్ట్స్ కళాశాలలో ఈ నెల 17,18న హాకీ, ఫుట్బాల్, బాల్ బ్యాట్మెంటన్, పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం. శివ శంకర్ రెడ్డి, డైరెక్టర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎస్వి యూనివర్సిటీ విచ్చేసి విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు కూడా చాలా ముఖ్యమని తెలిపారు. డాక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా గెలుపు ఓటములతో సంబంధం లేకుండా అందరూ కూడా బాగాడి వాళ్ళ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీ డైరెక్టర్ ఎం. శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి పోటీలను నిర్వహిస్తున్నందుకు ప్రత్యేకంగా డాక్టర్ అభినందించారు. డాక్టర్ ఎస్. ముస్తాక్ అహ్మద్ ఫిజికల్ డైరెక్టర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాట్లాడుతూ హాకీ ఫుట్బాల్, బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో జిల్లాలోని జిల్లాలోని వివిధ కళాశాలలు ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఆదివానం జరిగిన హాకీ పోటీలలో ఎస్వీ యూనివర్సిటీపై ఎస్వి ఆర్ట్స్ కళాశాల జట్టు 20 గెలుపొందింది. బాల్ బ్యాట్మెంటన్ ఫైనల్‌లో సిఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ పీలేరు జట్టు పై ఎస్. వి. ఆర్ట్స్ కళాశాల జట్టు 25 22 గెలుపొందింది. ఫుట్బాల్ ఫైనల్ ఎస్వీ ఆర్ట్స్ కళాజాల జట్టుపై గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నగిరి జట్టు 20 స్కోర్‌తో గెలుపొందింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున్ రావు, అధ్యాపకులు డాక్టర్ ఎం కిషన్, డాక్టర్ ఎం భీమన్న ఎం కిరణ్, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

22 నుంచి శ్రీ సుబ్రహ్మణ్యస్వామి స్కంధ షష్టి ఉత్సవాలు

పుత్తూరు రూరల్, అక్టోబరు 19 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని తిరుపతి రోడ్డులో వెలసిన శ్రీ వల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 99వ సంవత్సరం ఈ నెల 22వ తేదీ బుధవారం నుంచి 28 తేదీ మంగళవారం వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త ఎం.సుందరం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం మూల ఉత్సవ విగ్రహాలకు అభిషేక

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అమానుషం

- ఎంఎల్‌సీ మేరిగ మురళీధర్

కోట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం అమానుషమని ఎంఎల్‌సీ మేరిగ మురళీధర్ అన్నారు. ఆదివారం కోట మండలం అల్లంపాడు గ్రామంలో వైసీపీ సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ముందుగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, మేరిగ మురళీధర్, పరిశీలకులు వీరేంద్రశర్మలకు వైసీపీ కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ బాణాసంచా వేడుకలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సీ మేరిగ మురళీదర్ మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశచరిత్రలో రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తీసుకొచ్చారని తెలిపారు. వాటిని కొనసాగిస్తే జగన్‌మోహన్‌రెడ్డికి ఎక్కడ మంచిపేరు వస్తుందోనన్న దురాలోచనతో చంద్రబాబునాయుడు తన బినామీల కోసం పిపిపి పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ పేద విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఐదు మెడికల్ కళాశాలల్లో తరగతులు నిర్వహిస్తున్నారని చెప్పారు. మరో మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. అనంతరం సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు డొనేషన్లు చెల్లించి ఇతర రాష్ట్రాల్లో వైద్య విద్యను అభ్యసించలేరన్న ఉద్దేశంతో జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చారని తెలిపారు. నేడు రాష్ట్రంలోని విద్యాసంస్థలన్నీ తెలుగుదేశం పార్టీ నాయకులకు చెందిన శ్రీచైతన్య, నారాయణ, భాష్యం తదితరవి నిర్వహిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వాసుత్రులను కూడా ప్రైవేటు పరం చేస్తారని అనుమానాలు వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర వైసీపీ పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణ రెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్‌రెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, సర్పంచ్ ఈశ్వరరెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రసాద్‌గౌడ్, జడ్పిటిసి సభ్యులు దాసరి కోటయ్య, ఉపసర్పంచ్ దేవరాల రాంబాబు, మహిళా నాయకురాలు రేష్మా, లలితారెడ్డిలు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

సిఐటియు మహాసభలకు రూ.92 వేలు వితరణ

గూడూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

గూడూరు సిఐటియు అంగన్వాడి సెక్టార్ నుండి ఆదివారం విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలకు మొదటి విడతగా యూనియన్ జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్ర మణ్యంకు గూడూరు అంగన్వాడి సెక్టార్ అధ్యక్షులు ఏ. ఇంద్రావతి కార్యదర్శి బిఎస్ ప్రభావతి రూ.92 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గూడూరు పట్టణ కార్యదర్శి బివి రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, కెవిపిఎస్ నాయకులు ఏంబేటి చంద్రయ్య, భవన కార్మిక సంఘం నాయకులు పుట్టా శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎంపీ గురుమూర్తి

వెంకటగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

వెంకటగిరి ఏర్పేడు జాతీయ రహదారి 565 పై ఏర్పేడు వద్ద నిర్మాణంలో ఉన్న రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులను త్వరగా పూర్తి చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. ఏర్పేడు వద్ద ఎలిసె 36 రైల్వే క్రాసింగ్ కారణంగా ఆ రహదారిపై తరచూ ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గుర్తించి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. 2023లో రూ. 98.76 కోట్లతో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం మొదలైనా పనులు ఇంకా నత్తనడకన సాగుతుండటం పట్ల ఎంపీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ ఐఐటి, ఐజర్ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల విద్యార్థులు, అలాగే వెంకటగిరి, రాపూరు ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నందున రైల్వే క్రాసింగ్ వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉందని పలువురు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎంపీ గురుమూర్తి రోడ్ ఓవర్ బ్రిడ్జ్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జ్ నిర్మాణాలను పరిశీలించారు. బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

మున్సిపల్ కార్మికులకు 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాలసుబ్రహ్మణ్యం డిమాండ్

గూడూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని తిరుపతి జిల్లా సిఐ టియు ఉపాధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. గూడూరులోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం రోజు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధ ఆధ్వర్యంలో గూడూరు పట్టణ కమిటీ మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు ధారా కోటేశ్వర అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించి మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల్ని, ఇంజనీరింగ్ కార్మికుల్ని, ఉద్యోగులని అందరిని పర్మినెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వేతనాలు పెంచుతామని, పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తవుతున్నా హామీలను తుంగలో తొక్కారని పర్మినెంట్ ఊసే లేదని అన్నారు. మున్సిపల్ యూనియన్ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో నవంబర్ 15,16 తేదీల్లో జరుగుతున్నాయని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు ఈ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు ధారా.కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డిపల్లి చెంగయ్య, మున్సిపల్ యూనియన్ గూడూరు పట్టణ గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, సిఐటియు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో వైసీపీ శ్రేణులపై అక్రమ కేసులు

- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆరోపించారు. ఆదివారం తడ మండలం పూడి సర్పంచ్ పరమశివం కుటుం బాన్ని వైసీపీ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సుమారు 75 సంవత్సరాల వయ స్సు ఉన్న పూడి సర్పంచ్ పరమశివంను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. రాబోయే రోజుల్లో దీనికి రెట్టింపు ఫలితం ఉంటుందని హెచ్చరించారు. పరమశివం కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ మండల అధ్యక్షులు, తడ సర్పంచ్ కెలివి ఆర్ముగం, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారదర్శకత అంటే ఏమిటి..?

రామ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించిన సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి

వాకాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పదే పదే పారదర్శకత లేదంటూ ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యాఖ్యానిస్తూ వున్నారని, అసలు పారదర్శకత అంటే ఏమిటి అని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని టిడిపి సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి ప్రశ్నించారు. వాకాడు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్‌కు చెందిన భూములు కౌలు వ్యవహారంపై రామ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలపై టిడిపి నాయకులు తీవ్రంగా స్పందించారు. విజయ్ శేఖర్ రెడ్డి స్పందిస్తూ వాస్తవాలు వక్రీకరిస్తున్నారని, కొందరు దేవస్థానం భూములలో మట్టి విక్రయించి లక్షలాది రూపాయలు సంపాదించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కులాలకు, మతాలకతీతంగా పనిచేస్తున్నారన్నారు. ప్రధానంగా ఆయన దళితుల పక్షపాతిఅని, దేవుళ్లకు కులాలను రుద్దడం విచారకరం, దేవస్థానం అభివృద్ధి ఎమ్మెల్యే లక్ష్యం అని మరో టిడిపి నాయకుడు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి అన్నారు. వాకాడు మండలంలో దేవస్థానముల అభివృద్ధికి ఎమ్మెల్యే తన వంతుగా కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి లక్ష్యంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఆలయ ట్రస్టీ బోర్డు అధ్యక్షులు హయాంలో 23 లక్షలకు కేవలం 13 లక్షలు దేవస్థానంకు జమచేయడం, అదీ ఐదేళ్లలో అని, దేవస్థానం గదులు వేలంపాటను పది మందితో నిర్వహించినట్టు రహస్యంగా రికార్డుల్లో నమోదు చేయడం పారదర్శకమా, ఆలయ భూముల్లో ఇష్టారాజ్యంగా మట్టి తోలి జేబులు నింపుకున్నారని, ఆరోపించారు. అయితే తాము కేవలం ఒక ఏడాదిలో ఎమ్మెల్యే సూచనలతో 5 లక్షల 20 వేల రూపాయలు జమ చేసామని గుర్తు చేశారు. దేవాదాయ శాఖనిబంధనలు మేరకు గదులకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తున్నాం

కెవిపిఎస్ నాయకులు

గూడూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ కుల వివక్ష పోరాట సంఘం జిల్లా కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా గూడూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం కెవిపిఎస్ గూడూరు మండల మొదటి మహాసభ ఏంబేటి చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం తిరుపతి జిల్లా కుల వివక్ష పోరాట సంఘం జిల్లా కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాలలో అంటరానితనం, కుల వ్యవక్ష ఇప్పటికే కొనసాగుతూవుందని, ప్రభుత్వాలు ఎన్ని మారినా దళితుల సంక్షేమ పథకాలు నీరు గారుస్తున్నారని, ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ విధులను పక్కదోవ పట్టిస్తున్నారని, ప్రభ్నుత్వ మంజూరు చేస్తున్న వృద్ధాప్య పెన్షన్లలలో ఎక్కువ మంది ఎస్సీ. ఎస్టీలు ఉన్నారని ఏదో ఒక వంక పెట్టి పెన్షన్లు రద్దు చేస్తున్నారని, అందరికీ వర్తించే విధంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు అడపాల ప్రసాద్, ఉపాధ్యక్షులు బి.నారాయణ, కార్యదర్శి ఏంబేటి చంద్రయ్య, సహాయ కార్యదర్శి రాగిపాటి నారాయణ, ట్రెజరర్ ఏకుల వెంకటరమణయ్య మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉయ్యాల నరసింహులు, గోను మదన్, దాసరి ప్రసాద్ మునగపాటి వెంకటరత్నమ్మ, ఎం.ప్రవంతి, ఏ. సుధాకర్, వి.వీరరాఘయ్య, జి. వెంకటేశ్వర్లు, గంటా వెంకటేశ్వర్లు దారా కోటేశ్వరరావు, నల్లిపాకవెంకటరమణయ్యలు కమిటీ సభ్యులుగా కొనసాగనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సి.ఐ.టి.యు ఉపాధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, మున్సిపల్ సంఘం జిల్లా కార్యదర్శి వి.చెంగయ్య,గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, గండికోట మధు, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయమే దీపావళి

పెళ్లకూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త :

ప్రజలందరూ ఈ దీపావళి పండుగను సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని ప్రకృతి కాలుష్యానికి సాధ్యమైనంత దూరంగా దీపాల పండుగను జరుపుకోవాలని పెళ్లకూరు మండలం తెదేపాఅధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆకాంక్షించారు. అదేవిధంగా చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ దీపావళి పండుగను జరుపుకుంటారని మన నాయకుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రామ రాజ్యంలోని రాములు పాలనను తలపిస్తుందని అన్నారు.

బాణసంచా దుకాణదారులు పాటించకపోతే చర్యలు: సీఐ

వెంకటగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బాణ సంచా దుకాణాలను సిఐ ఏవి రమణ, ఎస్సై ఏడుకొండలు వీగిరి సిఐ పరిశీలించారు. బాణ సంచా దుకాణదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. బాణ సంచాదారుల లైసెన్సులను పరిశీలించారు. నిబంధన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన ఫైర్ ఇంజన్ కూడా పరిశీలించారు. దుకాణదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

గుమ్మిడిపూడి కాలనీలో కార్డన్ సెర్చ్

తడ, అక్టోబర్ 19 ప్రభాతవార్త

తడ మండలంలోని గుమ్మిడిపూడి కాలనీలో ఆదివారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నాయుడు పేట డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 15 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలియజేశారు.

సీఎంకు ఉపాధ్యాయ సంఘం నాయకులు కృతజ్ఞతలు

వెంకటగిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు డి ఎ ఇవ్వడం పట్ల ఉపాధ్యాయ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎలాంటి ఆందోళనలు లేకున్నప్పటికీ ఉద్యోగ,ఉపాధ్యాయుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని స్వయంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని సంఘాల నాయకులతో చర్చలు జరపమని మంత్రుల బృందాన్ని ఆదేశించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులతో మంత్రుల బృందం చర్చించి చర్చల సారాంశాన్ని మంత్రుల బృందం ద్వారా తెలుసుకున్న ముఖ్యమంత్రి అదే రోజు సంఘాల నాయకులను ముఖాముఖి కలుసుకొని ఒక డిఏ మంజూరు చేయటం పట్ల రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ తాళ్ళూరు శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఒక డి ఏ మంజూరు చేశారు అనేదానికంటే ముఖ్యమంత్రి స్వయంగా సంఘాలను చర్చలకు ఆహ్వానించడం,వారిని గౌరవించడం, వారి పట్ల సానుభూతితో వ్యవహరించడం, కలసి ఫోటోలు దిగడం ఉద్యోగులను నాయకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసిందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

నిబంధనలు తప్పనిసరి

సూళ్లూరుపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త

బాణాసంచా విక్రయదారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూళ్లూరుపేట తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం సూళ్లూరుపేటలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఫైర్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ ఫైర్‌పోస్టులో 24 గంటలూ ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఎలాంటి అపశృతి చోటుచేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎస్ఐ బ్రహ్మనాయుడు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి వ్యాపారులకు పలు సూచనలిచ్చారు. ఇసుక, నీరు తప్పకుండా ప్రతి దుకాణం వద్ద ఉండేలా చూసుకోవాలని వ్యాపారులను కోరారు. బాణాసంచా కొనుగోలు చేసేందుకు వచ్చే వారు తమ వాహనాలను బాణాసంచా దుకాణాలకు దూరంగా పెట్టుకోవాలని, ఇందుకు సంబంధించి పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల మైదానం దీపావళికి టపాసులు కొనుగోలు చేసేవారితో కళకళలాడింది.

ప్రతి ఇంట దీపావళి వెలుగు...ఆనందం నింపాలి

-టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు,ఈఓ సింఘాల్ శుభాకాంక్షలు

తిరుమల,అక్టోబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:

కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు, ప్రజల ఇంట దీపావళి పండుగ వెలుగులు ఆనందం నింపాలని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ ఆకాంక్షించారు. శ్రీవారి భక్తులకు, ఉద్యోగులకు ,శ్రీవారిసేవకులకు ఆదివారం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీవారి కరుణ కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండి అందరికీ ఆరోగ్యం ఐశ్వర్యం ఆనందం అభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. తిరుమలేశుని అనుగ్రహంతో దేశం,రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆయన కోరారు.

నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: కమిషనర్

తిరుపతి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

తిరుపతి నగర ప్రజలకు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి కమిషనర్ ఎన్. మౌర్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీకని, దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పండగ వేళలో బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణహిత టపాసులు వినియోగించాలని కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గణనాథుని సన్నిధిలో పలువురు ప్రముఖులు

కాణిపాకం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని ఆదివారం పలువురు దర్శించుకున్నారు. ఈమేరకు గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ తనయుడు సినీ హీరో గల్లా అశోక్,టీటీడీ ఛీప్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ, పూతలపట్టు ఎమ్మెల్యే కిలికిరి మురళీమోహన్‌లు వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ వాసు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట ఆలయ చైర్మన్ మణినాయుడు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

'ఆగమోక్తంగా పూర్ణాహుతి'

ముగిసిన కల్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

చంద్రగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్స వాలలో ఆదివారం ఆగమోక్తంగా పూర్ణాహుతి సమర్పించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రదాన అర్చకులు పార్థసారధి, బాలాజీ రంగాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు నారాయణాచార్యులు పవిత్రోత్స వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాగశాల వద్ద వైధిక కార్యక్రమాల అనంతరం శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న ఉత్స వమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో విశేష అభిషేకం గావించి స్నపన తిరుమంజనం కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్స వమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తిరుచ్చిపై తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలో వైధిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్స వాలను ముగించారు. తదుపరి కుంభసంప్రోక్షణ, ఆచార్య బహుమానం అందజేశారు.

శ్రీహథీరామ్ బాలాజీ ఆలయాన్ని సందర్శించిన తెలంగాణా ఎమ్మెల్యే

తిరుపతిరూరల్, అక్టోబర్19 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ వేదాంతపురం గ్రామ పంచాయతీ పరిధిలోని విద్యుత్ నగర్‌లో వెలసిన శ్రీహథీరామ్ బాలాజీ ఆలయాన్ని ఆదివారం తెలంగాణా ఎమ్మెల్యే ఈటేల రాజేంద్ర సందర్శించారు. ఈ నెల 17 నుండి 19వ తేదీ వరకు శ్రీ హథీరామ్ బాలాజీ వారి శ్వేత వర్ణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన విషయం తెల్సిందే. శ్రీవారి పరమ భక్తుడైన శ్రీహథీరామ్ విగ్రహ ప్రతిష్ట చేయడం సంతోషదాయకమని ఈటేల తెలిపారు. శ్రీవారికి సమీపాన ఉన్న ప్రాంతంలో శ్రీవారి భక్తుడైన హథీరాంజీ బావాజీ విగ్రహ ప్రతిష్టించడం సాహసోపేతమే అన్నారు. ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని హథీరామ్‌జీ పరమ భక్తుడైన భుక్యా శివా నాయక్ ఈ దృఢ సంకల్పానికి పూనుకోవడం పూర్వజన్మ సుకృతమే అన్నారు. ఆకార్యక్రమంలో శ్రీహథీరామ్ బావాజీ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త భుక్యా శివ నాయక్, జిల్లా అధ్యక్షులు వెంకటరమణ నాయక్ లు పాల్గొన్నారు.

కొండకిందపల్లెలో రంకేలేసిన కొడెగిత్తలు

వెదురుకుప్పం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :

దీపావళి సంబరాలలో భాగంగా మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయితీ పరిధిలోని కొండకిందపల్లెలో నిర్వహించు జల్లికట్టు సంబరాలు అంబరాన్ని అంటాయి .... కొడెగిత్తలు రంకేలు వేయడంతో యువకులు పౌరుషంతో బరిలోకి దిగడంతో జల్లికట్టు సంబరాలు అంబరాన్ని తాకాయి. రైతులు గిత్తలకు కొమ్ములు చెక్కి రంగులు వేసి చెక్క పట్టీలు కట్టి అందంగా అలంకరించారు. ఇష్ట దైవం, రాజకీయ నాయకులు, సీని నటుల ఫోటోలతో కొమ్ములకు చెక్క పటీలు,టవలు, నగదు కట్టి యువతపై బరిలోకి దించారు. జనం చేరుకోవడంతో మిద్దెలు, వీధులు జన సంద్రంగా మారిపోయాయి. అలంకరించి గిత్తలను దప్పుల దరువులు మధ్య అల్లె వద్ద వదలడంతో యువకులు రెట్టించిన ఉత్సహంతో బరిలోకి దిగి చెక్క పట్టీల కోసం గిత్తలతో కుస్తీకి దిగడంతో ఈలలు, కేరితల నడుమ నువ్వ ... నేన అంటూ పోటా పోటీగా పోరు జరిగింది. కొన్ని గిత్తలు దొరికిపోవడంతో యువకులు చెక్క పట్టీలను చేజిక్కించుకుని విజయదరహాసంతో కేరితలు కొట్టారు. మరీ కొన్ని గిత్తలు జనంను చీల్చుకుంటూ యువకులను నిరాశ పర్చుతూ పరుగులు పెట్టాయి .... పోటా పోటీగా సాగిన గిత్తల పోరులో కొన్ని సార్లు గిత్తలదే పై చేయికాగా ... కొన్ని సార్లు యువకులదే పైచేయిగా మారింది. దుమ్ము రేపుతూ గిత్తలు చేసిన సందడిని మిద్దేల పై నుంచి వీక్షించిన చూపరులకు కనులవిందు చేసింది. గిత్తల పోటీలు రసవత్తంగా సాగాయి. చెదురు మదురు సంఘటలు మినహా అద